విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు

శనివారం 05 అక్టోబర్ 2024 8 పేజీలు

నేడు బాధ్యతలు స్వీకరణ

- ఏపీ మారిటైం బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్య
- ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు
- మంగళగిరి బోర్డు కార్యాలయంలో కార్యక్రమం
- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు :

టీడీపీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న టీడీపీ నాయకులు దామచర్ల సత్యనారాయణ (సత్య) ఇటీవల ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్‌గా నియమితులైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. మంగళగిరి సమీపంలో ఎన్‌ఆర్ఐ మెడికల్ కాలేజి దగ్గర ఉన్న మారిటైం బోర్డు కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్య క్రమానికి తెలుగు తమ్ముళ్లు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో దామచర్ల సత్యకు ప్రత్యేక గుర్తింపు, ఆదరణ ఎక్కువగా ఉంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదట ప్రకటించిన 20 మంది చైర్మన్‌ల జాబితాలో ప్రాధాన్యత కలిగిన మారిటైం బోర్డు చైర్మన్‌గా ఆయనను ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సత్య 5వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలువురు మంత్రులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీతో ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. జిల్లా నుంచి భారీ ర్యాలీగా మారిటైం బోర్డు కార్యాలయం వరకు తెలుగు తమ్ముళ్లు ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

భారీగా ఒంగోలుకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-దొనకొండ: వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులుగా దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి పదవీ బాధ్యత స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో 75 వాహనాల్లో భారీగా నాయకులు, కార్యకర్తలు ఒంగోలుకు తరలి వెళ్ళారు. మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, గుంటు పోలయ్య, కాలూరి రమణయ్య, బత్తుల వెంకటసుబ్బయ్య, నూనె వెంకటరెడ్డి, సైరాబాను, కసిబిసి నాగరాజు, తాల్లూరి నగేష్, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, గోనా జాకోబ్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలున్నారు.

వేద గాయత్రీగా దర్శనమిచ్చిన ఈశ్వరాంబ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా శుక్రవారం వేద గాయత్రీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ గాయత్రీ మహా మంత్రం పఠించి, అమ్మవారికి అష్టోత్తర శతనామావళి, పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజలు చేసి మహా నైవేద్యం సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు పురోహితులు మణిబాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. శనివారం ధనలక్ష్మీగా దర్శనమివ్వనున్నట్లు భైరవానంద స్వామి తెలిపారు.

రైతు ఉత్పత్తిదారుల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఏపీయం జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన రైతు ఉత్పత్తిదారుల మండల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఏపీయం జె.నారాయణరావు పాల్గొని ప్రాధాన్యతలు, నిర్వహాణపై అవగాహన కల్పించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు పెమ్మసాని రాములు, ఉపాధ్యక్షులు కిలారి లక్ష్మీనరసింహా, కార్యదర్శి ఫణిదపు వీరాంజనేయులు, ఉప కార్యదర్శి కాటే చెన్నకేశవులు, కోశాధికారి బి.నాగేశ్వరావు మరియు 10 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎక్సైజ్ సీఐకి అభినందనలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : యర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ శ్రీనివాసులను పుల్లలచెరువు మండలం ఐటీ వరం గ్రామ టీడీపీ నాయకులు, రాష్ట్ర తెలుగుయువత నాయకులు పోట్ల గోవిందు, పావులూరి యోగయ్య, సూరబత్తిన రమేష్, గద్దె మల్లయ్య సోమేపల్లి సుబ్బారావులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పని చేసి అభివృద్ధికి కృషి చేద్దామని నూతన ఎంపీడీవో డి సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం నూతన ఎంపీడీవోగా డి సురేష్ బాబు పదవి బాధ్యతలు స్వీకరించి ఈ సందర్భంగా మాట్లాడారు. సిబ్బంది పనితీరుఅడిగి తెలుసు కున్నారు. వీరు కొరిశపాడు మండల ఎంపీడీవోగాపనిచేస్తున్న డి సురేష్ బాబు సంత నూతలపాడుకు ఎంపీడీవోగా బదిలీ విచ్చేశారు. నూతన ఎంపీడీవో సురేష్ బాబును పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది రాజకీయ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఎన్‌పాడు సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా అజయ్ బాబు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం వేజెండ్ల అజయ్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ఎం దేవకుమార్ డిస్ట్రిక్ విఆర్ కు బదిలీ అయ్యారు. డిస్ట్రిక్ వి ఆర్ లో ఉన్న అజయ్ బాబును సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు జారీ చేశారు.

వైసీపీకి వీర విధేయుడిగా ఉంటా

- జీవితమంతా జగన్ వెంటే పయనం
- దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి
- వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఘనంగా ప్రమాణ స్వీకారం
- జిల్లా నుండి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- పలువురు శుభాకాంక్షలు

ప్రమాణ స్వీకార మహోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి

మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని

విశాలాంధ్ర-ఒంగోలు : తన జీవితాంతం వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కే వీర విధేయుడుగా ఉంటానని,పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడే నిజమైన కార్యకర్తగా నిలబడతానని దర్శి ఎమ్మెల్యే, నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకారానికి ముందుగా చీమకుర్తి నుండి ఒంగోలు వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒంగోలులోని చర్చి సెంటర్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ర్యాలీగా బయలుదేరి హౌసింగ్ బోర్డ్ పార్టీ నూతన కార్యాలయంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నూతన అధ్యక్షత బాధ్యతల స్వీకారం అట్టహాసంగా జరిగింది.నూతన అధ్యక్ష ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులువేలాదిగా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన జీవితాంతం రుణపడి ఉంటానని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిలు తన కుటుంబానికి అన్నివేళలా అండగా నిలిచారనిఅన్నారు.తను ఖాళీగా ఉన్నాను ఏదో ఒక పదవి ఇవ్వన్నా అని జగన్ని అడిగితే దర్శి ఎమ్మెల్యేగా నిలబెట్టాడని,తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డిని నన్ను ఎమ్మెల్యేలుగా నిలబెట్టి తమకు రాజకీయ భవిష్యత్తును చూపించిన వైయస్ఆర్ కు జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. చాలామంది జిల్లా అధ్యక్ష బాధ్యత తీసుకుంటున్నవు,అది ముళ్ళ కిరీటం అని భయపెట్టినా,వెన్నుపోటు పొడుస్తారని హెచ్చరించారు అన్నారు. తాను

ఎన్నికల్లో నిలబడినప్పుడు తనను వెన్నుపోటు పొడిచేందుకు దాదాపు 30 మంది దాకా తనను ఓడించటానికి వేయింపగళ్ళు పని చేశారన్నారు.కార్యకర్తలే తనను గెలిపించారని,కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ కొంతమంది అధికారంలో ఉన్నప్పుడు వస్తుంటారు పోతుంటారని అధికారం లేనప్పుడు మాత్రమే పని చేసే వాళ్లే నిజమైన కార్యకర్తలని అన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగిందని జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు బాధపడుతున్నారని, కచ్చితంగా ముమ్మందు జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలకు అండగా నిలబడే రోజు వస్తుందని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను టిడిపి కూటమి శ్రేణులు భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులకు పాల్పడుతూ బెదిరించాలని చూస్తే కొంతకాలం మాత్రమే అది సాగుతుందనిఅన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిరగబడితే చెట్టుకొకరు, పుట్టుకొకరు వెళ్లిపోతారని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మెరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్,కరణం వెంకటేష్, ఒంగోలు నగర పార్టీ అధ్యక్షులు కటారి శంకర్, జూపూడి ప్రభాకర్ రావు, కనకారావు మాదిగ, కనిగిరి అసెంబ్లీ నాయకులు దాద్దాల నారాయణ, బన్నీ,కుప్పంప్రసాద్, మారెడ్డి సుబ్బారెడ్డి, బడుగు ఇందిర బొట్ల రామారావు, బొట్ల సుబ్బారావు, దుంప చెంచి రెడ్డి,కొత్తపట్నం ఎంపీపీ అంజిరెడ్డి, ఇనగంటి పిచ్చిరెడ్డి,ప్రజా ప్రతినిధులు సర్పంచులు జడ్పీటిసి మెంబర్లు కార్పొరేటర్లు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

గాజాలో దాడులు ఆపాలి

- 7న జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయండి
- వామపక్ష పార్టీల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : గాజాపై ఇజ్రాయిల్ ఆటవిక దాడులు మొదలుపెట్టి ఏడాది అవుతున్న సందర్భంగా తక్షణమే యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ జరిపి ఘర్షణలకు స్వస్తి పలకాలని కోరుతూ ఈనెల 7వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయేల్ హమాస్ దాడికి ప్రతీకార దాడి పేరుతో ఇజ్రాయిల్ పాలిస్తానపై విచక్షణారహితంగా క్రూరమైన దాడులకు దిగింది అన్నారు. ఫలితంగా 42 వేల మందికిపైగా పాలస్తీనీయులు మరణించారన్నారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉన్నారన్నారు. వాస్తవానికి ఈ సంఖ్య ఆగస్టు 6 నాటికి 85 వేల కు పైగా ఉండవచ్చని ప్రముఖ మెడికల్ జనరల్ జర్నల్ లాన్సింగ్ అంచనా వేసింది అన్నారు.ఇందులో ప్రత్యక్ష, పరోక్షం మరణాలు రెండు ఉన్నాయన్నారు. ఇజ్రాయిల్ ఈ మతోన్మాద చర్యలు జాతి నిర్మూలనకు దారితీస్తుందని జనవరిలో అంతర్జాతీయ న్యాయస్థానం వ్యాఖ్యానించిందన్నారు. కాల్పుల విరమణ కోసం జరుగుతున్న అర్థవంతమైన అన్ని చర్చలను ఇజ్రాయిల్ తోసేస్తూ మరోవైపు ఏడాది పొడుగునా దాడి కొనసాగిస్తుందని పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న ఊచ కోత, రాక్షసత్వాన్ని నిరసిస్తూ తక్షణమే యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో, జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ నిరసన కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు కె వీరారెడ్డి, కొత్తకోట వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు.

పేరమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ నందు మంగమ్మ పల్లి గ్రామంలో కీర్తిశేషులు వేలూరి కృష్ణారెడ్డి రిటైర్డ్ టీచర్ వారి సతీమణి వేలూరి పేరమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అక్కడికి చేరుకొని పేరమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, వేలూరి రామకృష్ణారెడ్డి, తిన్నలూరి రంగారావు టీచర్, రాయ నూతల కిషోర్, బాలయ్య, భాస్కర్, బ్రహ్మనాయుడు, కృపయ్య, గరటయ్య, మరియు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ముండ్లమూరు ఎంఆర్‌ఐగా రామచంద్రమూర్తి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల రెవెన్యూ ఎంఆర్ఐగా పుట్టంరాజు వెంకట సీతా రామ చంద్రమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆర్ ఐ గా పని చేసిన కె.వి ప్రసాద్ తాళ్లూరుకు బదిలీపై వెళ్లారు. తాళ్లూరులో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ ముండ్లమూరు ఎంఆర్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూకు సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు.

శివ ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని శుక్రవారం ఒంగోలు తన క్యాంపు కార్యాలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు కలిసి ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రాబోవు రోజుల్లో అధికారంలో తీసుకొచ్చేందుకు పార్టీ కార్యకర్తలను సమన్వయంతో పని చేసే విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు అని తెలిపారు.

లిడ్ క్యాప్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యరావు తాడేపల్లిలోని లిడ్ క్యాప్ ఆఫీసు నందు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ తెలిపారు.

గ్రామసభలో అవగాహన

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో మరియు గాయంవారిపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 - 2026 సంవత్సరానికి పనులు గుర్తింపు కొరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేసే వివిధ రకాల పనుల గురించి ప్రజలకు వివరించారు. గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, బూచి కోటిరెడ్డి, బూచి రామ కోటిరెడ్డి, సచి వాలయ సిబ్బంది, ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్,కాశమ్మ, కేతిరెడ్డి కొండారెడ్డి, నాగేంద్ర, వెంకటేశ్వర్‌రెడ్డి, బెల్లంకొండ నాగూరు, మేకల పోలయ్య, నాలి గంగాధర్ పాల్గొన్నారు.

దర్శి ఈఓఆర్డీగా సుధాకర్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండల ఈవో ఆర్డిగా ఆవుల సుధాకర్ బాధ్యతలు తీసుకున్నారు. కొత్తపల్లి కార్యదర్శిగా నియమితులై ఈవో ఆర్డిగా బాధ్యతలు అప్పగించారు. సీనియర్ అసిస్టెంట్‌గా సత్యం నియమితులయ్యారు. ఇరు వురిని కార్యాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శులు శాలువలు పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈఓఆర్‌డి సుధాకర్ మాట్లాడుతూ మం డలంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రజా ప్రతి నిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.

తహసీల్దార్‌ను మార్చండి..

కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా

విశాలాంధ్ర-తర్లుపాడు : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండల స్థాయి అన్ని శాఖల అధికారుల బదిలీలో భాగంగా తర్లుపాడు మండల రెవెన్యూ తహసీల్దారుగా కనిగిరి డివిజన్ నుండి డిఏఓగా పనిచేసి జయవర్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సుమారు నెలరోజులు గడవకముందే, మండల ప్రజల్లో ఈయనపై వ్యతిరేకత ఏర్పడింది. తహసీల్దారు జయ వర్ధన్ రెడ్డి ఒక్కొక్క సర్టిఫికెట్‌కు ఒక్కొక్క రేటు తీసుకుంటున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఉదయం అల్లాబక్ష అనే లబ్ధిదారుడు ముందుగానే సచివాలయంలో క్యాస్ట్ సర్టిఫికెట్ నిమిత్తం దరఖాస్తు చేసుకొన్నాడు. తరువాత తహసీల్దార్ సంతకం కోసం ఆయన వద్దకు వచ్చి లబ్ధిదారుడు అడగడం జరిగింది. దీంతో తహసీల్దార్ 500 రూపాయలు ఇస్తేనే సంతకం పెడతాననడంతో అల్లా బక్షు కంగుతిన్నాడు. కొంతమంది పాత్రికేయుల సమక్షంలోనే తహసీల్దార్‌తో లంచం ఇవ్వను, ఎందుకు ఇవ్వాలి అంటూ వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఈ అధికారి వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్యాలయం చుట్టూ రాత్రింబవళ్లు ప్రదక్షిణ చేస్తూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులందరూ ఏకమై కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్వో మాకొద్దు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామంటూ ఆందోళన చేశారు. దీంతో తహసీల్దార్ జయవర్ధన్ రెడ్డి బయటికివచ్చి మాట్లాడుతుండగానే లబ్ధిదారులందరూ ముక్తకంఠంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ ఏం సమాధానం చెప్పలేక వెనుతిరిగి కార్యాలయంలోకి వెళ్లారు. లబ్ధిదారులందరూ కార్యాలయంలో లబ్ధిదారులకు సక్రమంగా పనులు జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తర్లుపాడు మండల రెవెన్యూకార్యాలయంపై ప్రత్యేకమైన దృష్టి సారించి అవినీతి పరులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఏఆర్‌కె మోటార్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక కందుకూరు రోడ్డులో స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఏఆర్‌కె మోటార్స్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన హీరో షోరూంను మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరిల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణముగా ద్విచక్ర వాహనాలను అందించి వ్యాపార అభివృద్ధిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బోయల్ల నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి మోరబోయిన హుస్సేన్ రావు యాదవ్, మాజీ సర్పంచ్ డివి మనోహర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి యారవ ప్రసాద్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, యాదవ్, జనసేన జిల్లా కార్యదర్శి వై.రహముల్లా పాల్గొన్నారు.

అంట కాగిన అధికారికే అధికారం

విశాలాంధ్ర-దర్శి : వైసిపి ప్రభుత్వంలో పెత్తనం చెలాయించి ఆ పార్టీ నాయకులతో అంటకాగి తెలుగుదేశం పార్టీ వారిని ఇబ్బంది పెట్టిన అధికారులకి, ఉద్యోగులకి నేటి ప్రభుత్వంలో అగ్రస్థానం దక్కుతుంది. కొందరు స్వార్ధం వలన నిజమైన పార్టీ కార్యకర్తలు నాయకులు నవ్వుల పాలవుతున్నారు. దర్శి మండలం ఆర్ అండ్ బి జేఈగా ఎస్కే రఫీ నియమితులయ్యారు. వారం రోజుల క్రితం ఇక్కడ రెగ్యులర్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. వైసీపీ ప్రభుత్వంలో ఈ జేఈ విధులు నిర్వహించారు ఐదు సంవత్సరాలు పాటు కొనసాగారు. ఆ సమయంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో అంట కాగారు టిడిపి సానుభూతిపరులు నాయకులను తీవ్ర ఇబ్బందుల గురి చేశారు. నిబంధనలకు అనుగుణంగా టెండర్లు వేసి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను సైతం టిడిపి సానుభూతి పరులనే సాకుతో బిల్లులు రాకుండా చేశారు. స్థానికంగా అందుబాటులో ఉండరు పనులు పర్యవేక్షణ లేని సమయంలో కూడా కార్యాలయానికి రారు. దర్శి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ జె ఈ పర్యవేక్షణలో ఉంటుంది. వైకాపా ఆయాంలో అప్పటి శాసన సభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ చూచన మేరకు ఈ అధికారి గెస్ట్ హౌస్ ని వైకాపా కార్యాలయం గా మార్చారు.టీడీపీ నాయకులు కార్యకర్తలు అప్రంగాణం లోకి సైతం రాకుండా ఆంక్షలు విధించారు. తిరిగి అదే అధికారిని కొనసాగుతుండం తో వైకాపా వారే గెస్ట్ హౌస్ లో రాజ్యమేలు తున్నారు.వైకాపా వారికే గెస్ట్ హౌస్ విడిది ఇళ్లుగా కొనసాగుతుంది ఆర్ అండ్ బి లో పని చేస్తున్న సిబ్బంది పట్ల వివక్ష చుపుతుంటారు. తనకు నచ్చని వారి పట్ల కష్టమైన విధులకు పంపకుండా అతిథి గృహం వద్ద విధులు కేటాయిస్తారు. తనకు నచ్చిన వారికీ రహదారి మరమ్మత్తులకు పంపిస్తారు. అటువంటి అధికారిని తిరిగి నియమించడం పట్ల తెలుగుదేశం పార్టీ క్యాడర్లో తీవ్ర అసంతృప్తి ఎదురవుతుంది. పార్టీ అధికారం వచ్చినప్పటికీ గతంలో వేధింపులు గురిచేసిన అధికారిని పెత్తనం చలాయించే పరిస్థితి ఏమాత్రం తట్టుకోలేకపోతున్నారు. పార్టీ అధిష్ఠానం గుర్తించి వెంటనే ఈ అధికారిని తప్పించి సక్రమంగా విధులు నిర్వహించే అధికార నియమించాలని కోరుతున్నారు.

7 తేదీ లోపు ఈకేవైసీ చేయించాలి

దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో ఖరీఫ్ లో పంటలు సాగు చేసి ఈ పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ఈ నెల7 వ తేదీ లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని, దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ తెలిపారు.. శుక్రవారం మండలంలోని పెదారికట్ల వాగుమడుగు గ్రామాల్లో రైతుల పొలాల్లో స్వయంగా చూసి ఈ పంట నమోదు తనిఖీ చేసి, ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు ఈ కేవైసీని ఆయా గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని కె ప్రసన్న రంగ లక్ష్మి, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు శ్రీరామ్ రెడ్డి ,రమేష్ ఆయా గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత జగన్నాథ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల జగన్నాథ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు ఇసుపకొల్ల సురేష్ ఆధ్వర్యంలో గజమాల తో ఆయనను సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ పాత్రికేయులు ఓ ఏ. మల్లిక్ మాట్లాడుతూ దాదాపుగా 3 దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి సమర్థవంతంగా సేవలు అందించిన జగన్నాథ్ భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే కాకుండా పదవి విరమణ పొందిన తర్వాత కూడా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజంలో మంచి గుర్తింపును, గౌరవాన్ని తెచ్చుకున్న జగన్నాథ్ మరిన్ని పుట్టినరోజులు వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగన్నాథ్ కుటుంబంతో తనకు అనేక దశాబ్దాలుగా సాన్నిహిత్యం ఉందని ఆయన నిరంతర విద్యార్థిగా ఉంటూ అనేక కొత్త కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండే వ్యక్తి అని కొనియాడారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పని చేసిన కాలంలో జగన్నాథ్ సారు విద్యార్థులతో మమేకమై వారికి విద్యాబుద్ధులు నేర్పించ డంలోనూ, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు 10వ వార్డు ప్రజలు జగన్నాథ్ శార్వాణి దంపతులకు శాలువలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షి పత్రిక ఆర్సి ఇన్చార్జి జివిఎల్ నరసింహారావు, ఆంధ్రజ్యోతి యాడ్స్ ఇన్చార్జి మేడవరం మల్లికార్జున శర్మ, సిపిఎం నాయకులు డి కె ఎం రఫీ, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు మయూరి కాసిం తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని సన్మానించిన దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లా వైఎస్సీపీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని శుక్రవారం కనిగిరి వైసీపీ ఇంచార్జీ దద్దాల నారాయణ యాదవ్ ఘనంగా సన్మానిం చారు. జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పదవి బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో కనిగిరి నియోజకవర్గం నుంచి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు వంద వాహనాల్లో కార్యకర్తలు, నాయకులు భారీగా తరలినారు. ఈ సందర్భంగా దంతాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో వైసిపి పార్టీ బలోపేతమై గ్రామస్థాయిలో పార్టీ శాఖలు పటిష్టమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కస్తూరి రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, పులి శ్రీనివాసులు, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రహీం ఇతర సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని బేస్తవారిపేటకు చెందిన బీసీ గాండ్ల, తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు బోయిళ్ల రోషన్ బాబు మర్యాద పూర్వకంగా కలసి శాలువా, పూలబొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేయజేశారు.

షెడ్ల నిర్మాణంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరై నిర్మించనున్న గోకుల్ షెడ్ల నిర్మాణంపై రైతులకు శుక్రవారం ఎంఎన్ఎస్ఈజీఎస్ కార్యాలయంలో అవగాహన తరగతులు నిర్వహించారు. ఏపీఓ మురళి మాట్లాడుతూ మండలంలో 25 షెడ్లు మంజూరు అయినట్లు ఒక్కొక్క షెడ్ కు రూ.2.30 లక్షలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. షెడ్ ల బేస్ మట్టం నిర్మించాల్సిన విధానంపై చర్చించారు. ఈసీ ప్రసాద్, టీఏలు రమేష్, గురు బాబు, కోటేశ్వర రావులు పాల్గొన్నారు.

నేడు దామచర్ల సత్య ప్రమాణం స్వీకారం

- టీడీపీ కన్వీనర్ రవీంద్రబాబు

విశాలాంధ్ర-జరుగుమల్లి : కొండెపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం సైతం ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న మన అభిమాన యువ నాయకులు కొండెపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముద్దుబిడ్డ దామచర్ల సత్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్గా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జరుగుమల్లి మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అక్టోబర్ 5వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు మంగళగిరి లోని రాయల్ కన్వెన్షన్ హాల్ నందు జరుగు పదవి ప్రమాణం స్వీకరణ కార్యక్రమానికి విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని జరుగుమల్లి మండల టీడీపీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రత్యేక సమావేశంలో పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దామచర్ల సత్య అభిమానులు తెలుగు యువత, తెలుగు మహిళలు అందరూ పాల్గొని, దామచర్ల సత్య అను నేను అనే మాట కోసం మీరంతా కదలి వచ్చి మన నాయకులను ఆశీర్వదించాలని కోరారు.

అర్హులైన రైతులందరికీ మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందించాలి

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లాలో అర్హులైన రైతులందరికీ మైక్రోఇరిగేషన్ పరికరాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సంబంధిత కంపెనీలకు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయా కంపెనీల ప్రతినిధులతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో సూక్ష్మ సేద్యం తీరు, పరికరాల కోసం ఆసక్తి చూపుతున్న రైతుల వివరాలను ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. శ్రీ పి.వి.రమణ ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. ఇప్పటి వరకు 24 వేల మంది రైతులు మైక్రో ఇరిగేషన్

పరికరాల కోసం నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే రాయితీ పోనూ తమ వాటా డబ్బులను చెల్లించిన రైతులకు సంబంధించిన 2006 హెక్టార్లకు మైక్రోఇరిగేషన్ పరికరాలు సమకూర్చేలా సంబంధిత కంపెనీలకు అనుమతి ఇచ్చామని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆసక్తి చూపుతున్న రైతులందరూ త్వరగా తమ వాటా డబ్బులను చెల్లించేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ను ఆదేశించారు. తద్వారా పరిపాలనా పరమైన అనుమతులు త్వరగా ఇస్తానని ఆమె చెప్పారు. ప్రధానంగా మైక్రోఇరిగేషన్ సాగుకు ఎక్కువ అవకాశం ఉన్న జిల్లాలోని పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మైక్రో ఇరిగేషన్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు కూడా రైతులకు నాణ్యమైనవి సమకూర్చాలని, సకాలంలో రైతులకు వాటిని అందించడంతోపాటు తదనంతరం అవసరమైన సేవలను కూడా జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, ట్రిప్పరు లారీ పట్టివేత

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : అక్రమంగా ఇసుక తరలింపు సమాచారం మేరకు తనిఖీ చేసి ట్రాక్టర్, టిప్పర్ లారీనీ శుక్రవారం నాగులుప్పల పాడు మండల ఎస్ఐ బి.శ్రీకాంత్ సిబ్బంది సహాయంతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, టిప్పర్ ను పట్టుకొని సీజ్ చేసి స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది ఎస్సై బి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా ఇసుక అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు వుంటాయని, తప్పనిసరిగా అనుమతులు ఉండాలని తెలియజేశారు తనిఖీల్లో భాగంగా ఎస్సై వెంట ఏఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి ఎరిక్షన్‌బాబు పరామర్శ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నరసరావుపేటలో చికిత్స పొందుతున్న పుల్లలచెరువు టీడీపీ కార్యకర్త వేముల నాగరాజును యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వీడియో కాల్ ద్వారా పరామర్శించారు.

'ఈ - పంట' నమోదు రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ పంట నమోదు ప్రక్రియ గత నెలలో ముగిసినది. దానికి సంబంధించిన రికార్డులను మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ శుక్రవారం పరిశీలిం చారు. మండలంలోని పులిపాడు, పసుపుగల్లు, పోలవరం గ్రామాలకు సంబంధించి పంటలు వేసిన పొలాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ల ఆధారంగా పంట. విస్తీర్ణం, నీటిపారుదల, మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

పత్తి వ్యాపారిపై కేసు నమోదు

విశాలాంధ్ర-రాచర్ల : రైతులను మోసగించిన పత్తి వ్యాపారిపై పోలీసులు కేసు నమోదు చేశామని రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే రాచర్ల మండలం చోళవీడు గ్రామంలో రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేసేందుకు వచ్చిన కొమరోలు మండలానికి చెందిన వెంకటయ్య పత్తి వ్యాపారి తూకం వేయడంలో మోసానికి పాల్పడ్డాడు. స్థానిక రైతులు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. రైతుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కోటేశ్వరరావు వెంకటయ్య పై కేసు నమోదు చేశారు.

డీటీ పుల్లారెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన గుణపాటి పుల్లారెడ్డి కి శుక్రవారం పూలమాలలు బొకేలతో దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు ముండ్లమూరు డిప్యూటీ తహసీల్దారుగా పని చేస్తూ త్రిపురాంతకానికి బదిలీపై వెళ్లారు. తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేస్తే ప్రజల మన్ననలు పొందవచ్చు అన్నారు.

యానాదులు,మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : నదీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తూ కుటుంబాల ఆర్థిక పోషణ కోసం యానాదులు,మత్స్యకారులు నదులు, సముద్రాలలో చేపల వేటాడి కుటుంబ పోషణ కోసం ఆరుగాలం శ్రమించవలసి వస్తుందని మత్స్య శాఖ ఏడి సైదా నాయక్ అన్నారు.శుక్రవారం రేపల్లె మండలం పెనుమూడి,అనంతవరం గ్రామాలలో నివసిస్తున్న యానాది,మత్స్యకార కుటుంబాలకు సంఘాలు,సొసైటీలు వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాక్స్ యాక్ట్ ప్రకారం కాలువలో,చెరువులో నదుల్లో వేట చేసే యానాది, మత్స్యకారులకు ప్రభుత్వం ఆదుకొని చాపల వ్యాపారం చేసుకోవడానికి ద్విచక్ర వాహనాలు, వలలు, ప్రభుత్వం అందించడానికి సంఘాలుగా ఏర్పాటు చేసి తర్వాత ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలు యానాదులు, మత్స్యకారుల జీవన ఉపాధి మెరుగుపరుచుకోవడం కోసం ఈ సంఘాలు ఏర్పాటు చేయటం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. యానాదులు, మత్స్యకారులు జీవన విధానానికి ఆర్థికంగా మెరుగుపడాలని,అందుకనే ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని,10 నుండి 20 మంది సభ్యులు కలిస్తే ఒక సంఘం ఒక సొసైటీ రూపొందుతుందన్నారు. తద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ వారికి సబ్సిడీల రూపంలో ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడం జరుగు తుందని ఆయన వివరించారు యా నాదుల కుటుంబాలు, మత్స్యకార కుటుంబాలు సదస్సులో పాల్గొన్నారు.

68 మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం ఎక్సైజ్ ఎఈఎస్ పరిధిలోని 68 మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ఎఈఎస్ దాసరి బాలయ్య తెలిపారు. శుక్ర వారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం పరిధిలో 13, యర్రగొండపాలెం 13, గిద్దలూరు 13, కంభం 10, కనిగిరిలో 19 షాపులకు నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. వీటిలో 55 లక్షల రూపాయల్లోపు 24 షాపులు, 65 లక్షల రూపాయల శ్లాబులో 44 షాపులు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 9న దరఖాస్తు చేసుకు నేందుకు చివరితేదీ అని, 11న లాటరీ తీస్తా రని తెలిపారు. 12వ తేదీన షాపులు ప్రారంభించడం జరుగు తుందని అన్నారు. 2024 నుంచి 2026 వరకూ ఈ షాపుల లైసెన్సులు ఉంటాయని అన్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ మోడల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మార్కాపురం పట్టణంలో 4. కనిగిరి, గిద్దలూరులలో ఒక్కొక్క బార్ అండ్ రెస్టారెంటు ఉన్నట్లు తెలిపారు. బడి, గుడి, వైద్యశాలలకు 100 మీటర్ల దూరం అవతల షాపులను ఏర్పాటు చేస్తామని, నిర్వాహకులు ఖశ్చితంగా నిబంధనలు పాటించాలని చెప్పారు. ప్రెస్మీట్లో మార్కాపురం సీఐ ముక్కు వెంకటరెడ్డి, స్పెషల్ సీఐ గౌస్ బాషా పాల్గొన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

విశాలాంధ్ర - రేపల్లె : ఇసుక విషయంలో ప్రభుత్వం మాటలు గొప్ప చేతల్లో విఫలం అయిందని సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ ప్రభుత్వాన్ని విమర్శించా రు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో ఇసుక సమస్య ధర్నాలో భాగంగా రేపల్లె తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ,అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుకలో దోపిడీ చేసిందని, ప్రతిపక్షంలో ఉన్నపుడు విమర్శించిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వంద రోజుల పాలన పూర్తయిందని సభలు నిర్వహిస్తున్న ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఇసుక లేకపోవటం వల్ల ఉపాధి కోల్పోతున్న భవన నిర్మాణ కార్మికుల ఇబ్బందులు గురువుతున్నారు. ఈ ధర్నాలో సీపీఎం పార్టీ నేతలు వై.కిషోర్,కె. ఆశీర్వాదం,సేక.గోపి,వి.మావో,కే.రమేష్,దోవా అగస్టిన్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.ధర్మరాజు, చిట్టిబాబు,బాబురావు పాల్గొన్నారు.

యువతకు క్రికెట్‌లో శిక్షణ

విశాలాంధ్ర-పర్చూరు: క్రికెట్ శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోచ్ తులసి శివనాగేశ్వరరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పర్చూరు క్రికెట్ సబ్ సెంటర్ నందు దసరా సెలవులను పురస్కరించుకొని యువతకు ఈనెల 6వ తేది నుండి 13 వరకు ఉచితంగా శిక్షణ ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షులు నారిశెట్టి మోహన్‌దాస్, కార్యదర్శి కారసాల నాగేశ్వరరావు పాల్గొంటారని కోచ్ శివనాగేశ్వరరావు తెలిపారు. వివరాలకు 9666774132 సంప్రదించాలని కోరారు.

గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - యద్దనపూడి : దసరా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పూనూరు గ్రామంలో శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు ఆలయంలో అమ్మవారు గాయత్రి దేవి అలంకరణ భక్తులకుదర్శన మిచ్చారు.అమ్మవారికి ప్రత్యేక పూజ పంచామృత అభిషేకాలు కుంకు మార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి సుబ్బారావు,సాంబయ్య,శంకర్,శివయ్య, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పంచాయతీరాజ్ ఏఈగా మాధవరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల నూతన పంచాయతీ రాజు ఏఈగా మాధవరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ రాజు ఏఈ హనుమంతరావు బదిలీపై పంగులూరు మండలం వెల్లారు.నరసరావుపేటలో ప్రాజెక్టు సబ్ డివిజన్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేస్తూన మాధవరెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

వరద బాధితులకు రిటైర్డ్ ఉద్యోగులు చేయుత

విశాలాంధ్ర - యద్దనపూడి : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం అనంతవరం గ్రామానికి చెందిన పోపూరి నరసింహారావు రిటైర్డ్ టీచర్ రూ.12,500 చెక్కును ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావుకి అందజేశారు.వరద బాధితుల కోసం పర్చూరు నియోజకవర్గం నుంచి ఎక్కువ మంది చేయూత అందించారన్నారు. టీడీపీ నాయకులు గుదె తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ, సుబ్బారావు, నిమ్మల సాంబశివరావు,కొరటాల వీరయ్య చౌదరి,పెడవల్లి వెంకటేశ్వరరావు,అంజయ్య, మండవ నాని పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర టీడీపీ సూచనలతో రాష్ట్ర రెవెన్యూ మంత్రివ అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు ఐదో తేదీ శనివారం సాయంత్రం 3 గంటలకు రేపల్లె నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలపై అవగాహన సదస్సు జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలో రాష్ట్ర,జిల్లా నేతలు,మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు, అనుబంధ సంఘాల అధ్యక్ష,ప్రదాన కార్యదర్శిలు, క్లస్టర్,యూనిట్,బూత్ కన్వీనర్లు,గ్రామ,వార్డు అధ్యక్షులు పాల్గొనాని టీడీపీ కార్యాలయం ప్రతినిధి జీవి నాగేశ్వరరావు తెలిపారు.

ఆర్డీవో,మున్సిపల్ కమీషనర్లు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - చీరాల : చీరాల రెవెన్యూ డివిజన్ అధికారిణి,నూతన మునిసిపల్ కమీషనర్‌లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.చీరాల ఆర్డీఓగా సూర్యనారాయణ రెడ్డి బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో విశాఖపట్నంలో నేషనల్ హైవే స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దేవరకొండ అఖిల చీరాల ఆర్డీఓగా బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.చీరాల మునిసిపల్ కమీషనర్ చక్రవర్తి బదిలీపై వెళ్ళగా అబ్దుల్ రషీద్ బాధ్యతలు చేపట్టారు.చీరాల పురపాలక అభివృద్ధికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని అబ్దుల్ రషీద్ తెలిపారు.

పీసీ అండ్ పిఎన్‌డిపి చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : డిఎంహెచ్ఓ కార్యాలయంలో పిసి అండ్ పి.ఎన్.డి.పి చట్టంపై జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు పఠాన్ మహమ్మద్ ఖాన్ తెలిపారు.అక్రమ స్కానింగ్ సెంటర్‌లలో ఆడ బిడ్డల జననంపై అబార్షన్లు అరికట్టేందుకు ప్రతి స్కానింగ్ సెంటర్‌లో ఈ చట్టంపై అవగాహన కలిగించాలన్నారు.అదేవిధంగా చట్టంపై అవగాహన కలిగించే పోస్టర్లు కలిగి ఉండేలా డిఎంహెచ్ఓ స్కానింగ్ సెంటర్‌లకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.స్కానింగ్ సెంటర్ లలో స్కానింగ్ చేసే డాక్టర్ క్వాలిఫైడ్ అయినా డాక్టర్లు ఉండే విధంగా చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది,అధికారులు,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

7లోపు రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : పంట నమోదు చేయించుకున్న రైతులు తప్పనిసరిగా ఈనెల 7వ తేదీ లోపు ఈకెవైసీ చేయించుకోవాలని రేపల్లె మండలం వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు కోరారు.శుక్రవారం రేపల్లె రూరల్ మండలం పిరాట్లంక,చోడాయిపాలెం,గంగడపాలెం గ్రామాల్లో వ్యవసాయ అధికారి సందర్శించి ఆయా రైతుల పంటల వివరాలను తనిఖీ చేయడం జరిగింది.ఇప్పుడున్న పంట పొలాలను పరిశీలించి యాజమాన్య పద్ధతులను రైతులకు వ్యవసాయ అధికారి విజయ్ బాబు వివరించారు.

పేటేరు పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పేటేరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా దాసరి శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీలో భాగంగా ఇప్పటివరకు బేతపూడి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు బదిలీలలో భాగంగా పేటేరు పంచాయతీ కార్యదర్శిగా నియమితులై శుక్రవారం బాధ్యతల స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావును పంచాయతీ కార్యదర్శులు అబిద్ హుస్సేన్, దశరధ రామయ్య గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి,గ్రామ వైఎస్ఆర్సిపి ఇన్‌ఛార్జి కనపర్తి రవికిరణ్,ఎంపీటీసీరావు లక్ష్మీ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగులు రమేష్,సురేష్, సచివాలయ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శిగా పనిచేసిన దాసరి పుష్పకుమారి బేతపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - పర్చూరు : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.ఓఎన్ జీసీ, రామ్‌కి గ్రూప్ సంస్థల సహకారంతో కారంచేడు మండలం కారంచేడులో నిర్మించిన జేపీచెరువు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ 1ఎం ఎల్‌డి మైక్రో ప్లాంట్‌ను మంత్రి రవికుమార్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ జె.వెంకట మురళి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిసి శుక్రవారం ప్రారంభించారు.అదే గ్రామంలో నిర్మించనున్న మరొక ప్లాంటుకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర్లు,ఎంపీ పురందేశ్వరిల తనయుడు హితేష్ చెంచురాం ఒక కోటి రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు.సూక్ష్మ శుద్ధ జల కేంద్రంలో యంత్రాల పనితీరును పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో అతిథులు మాట్లాడారు.ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి రవికుమార్ అన్నారు. కారంచేడు మండలమే గాకుండా నియోజకవర్గం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ ఫండ్ నుంచి నిధులను కేటాయించి గ్రామ ప్రజల దాహార్తి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని తెలిపారు. మాతృభూమికి సేవ చేసే అవకాశం దక్కిందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. గ్రామంలో రహదారులు,కాల్వలు నిర్మించడం శుభపరిణామన్నారు.కాలుష్యమైన నీటిని ప్రజలు తాగుతున్నట్లు గుర్తించి శుద్ధ జల కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.అధిక నిధులు వెచ్చించి నిర్మించిన కేంద్రాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.యూనిట్ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.శుద్ధ జల కేంద్రం భవిష్యత్తులో మరమ్మతులకు గురైతే దాతలను ఆశ్రయించకుండా గ్రామస్తులే వినియోగంలోకి తెచ్చుకోవాలన్నారు.జలవనరులను సంరక్షించుకోవాలని సూచించారు. జన్మస్థలం,కన్నతల్లిని మరువకుండా మన వంతు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఊరి ప్రజల సంక్షేమాన్ని కోరుతూ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం అభినందనీయమన్నారు. 12 వేల జనాభా ఉన్న గ్రామంలో ప్రతిరోజు 10 లక్షల లీటర్ల శుద్ధ జలం పంపిణీ చేయడానికి ప్లాంట్ సమర్థంగా పని చేస్తుందన్నారు.గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు.సిసి రోడ్లు, సైడ్ కాల్వలు నిర్మిస్తామని,ఆర్ డబ్ల్యుఎస్ ద్వారా సురక్షిత నీటిని సరఫరా చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.కారంచేడు గ్రామానికి మరొక చెరువు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.కొమ్మమూరు కాల్వపై లస్కర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కారంచేడు గ్రామానికి అవసరమైన శుద్ధ జల కేంద్ర ప్రారంభించుకోవడం సంతోషదాయకమని మాజీమంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రయాణికులకు వసతులు కల్పనలో ఆర్టీసీ విఫలం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న బాపట్లలో పేరుకే బస్టాండ్. ప్రయాణికులకు వసతులు కల్పించడంలో ఆర్టీసి పూర్తిగా విఫలమయిందని ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాపట్ల జిల్లాగా ఏర్పడిన తర్వాత బాపట్ల నుంచి ప్రజలు ప్రజా అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం బాగా పెరిగిందని అంటున్నారు.జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న బాపట్లలో ఆర్టీసీ దానికి తగినట్టుగా ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైందని ప్రయాణికులు అంటున్నారు.పేరుకే పాత బస్టాండ్ సెంటర్ ఇక్కడ నుంచి అధికంగా ప్రయాణికులు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఉంటారు కానీ ఇక్కడ ఎటువంటి వసతులు లేక గంటల తరబడి ఎండలో నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఉందంటున్నారు.సరియైన సమయానికి బస్సులు అందుబాటులో ఉండవు గంటలు తరబడి బస్సు వచ్చే వరకు ఎండలో ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు.ప్రయాణికులు పసి పిల్లలతో వయసు మళ్ళిన వృద్ధులు ఎండకి వానకి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ నిలువు కాళ్ళ మీద బస్సు వచ్చే వరకు నిలబడి ఉండాలంటున్నారు.ఇప్పటికైనా పాలకులు అధికారులు బాపట్లకు అవసరమైన ప్రజా రవాణా నిమిత్తం సరిపడా బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికుల కోసం సరైన వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుచున్నారు.

- కాలంచెల్లిన బస్సులతో కాలయాపన

బాపట్ల జిల్లా కేంద్రమైన సందర్భంగా రవాణా పరంగా మెరుగైన సేవలతో దూసుకుపోతుందనుకున్న బాపట్ల ఆర్టీసీ డిపో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ సామెతను గుర్తుకి వస్తుందంటున్నారు.అత్యధిక ఆదాయం సమకూరే బాపట్ల గుంటూరు రూట్‌లో పక్కనున్న పొన్నూరు డిపో వాళ్ళు బాపట్ల డిపో ఆదాయాన్ని కొల్లగొడుతున్న కనీసం పట్టించుకునే నాధుడు కూడా లేదు అంటున్నారు.ఇకనైనా రవాణా పరంగా బాపట్ల డిపోను అభివృద్ధి చేయవలసిన బాధ్యత స్థానిక అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎంతైనా ఉందంటున్నారు.ఇకనైనా బాపట్ల ఆర్టీసీ అధికారులు డిపో అభివృద్ధికి దృష్టి సారించి వచ్చిన బస్సులను ఇతర డిపోలకు దారా దత్తం చేయకుండా వారు తీసుకుంటున్న జీతాలకు న్యాయం చేయవలసిందిగా అలాగే బాపట్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటున్నారు.జిల్లా కేంద్రం బాపట్ల నుంచి జిల్లా లోని అన్ని ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చెయ్యాలని కోరుకుంటున్నారు.

జిల్లా పంచాయతీ అధికారిగా కె.ఎల్.ప్రభాకరరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా పంచాయతీ అధికారిగా కె.ఎల్.ప్రభాకరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నూతన డిపిఓకి బాపట్ల ఇన్‌ఛార్జి డివిల్పిఓ,ఇఓపిఆర్ ఆర్డీ పులిశరత్ బాబు, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే పొలంబడి లక్ష్యం

విశాలాంధ్ర - అద్దంకి : రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే పొలంబడి లక్ష్యమని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు.శుక్రవారం కలవకూరులో వరి పంటలో నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ తనిఖీ



విశాలాంధ్ర - బల్లికురవ : బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు శుక్రవారం బల్లికురవ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీలో భాగంగానే స్టేషన్ తనిఖీ చేసి మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు,రౌడీషీటర్ల వివ రాలు, అక్రమ రవాణా తదితర అంశాలపై చర్చించారు. .హైవే రహదారులపై ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి వాటి వద్ద ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.దొంగతనాలు అరికట్టేందుకు రాత్రివేళలో పోలీసు గస్తీ ముమ్మరం చేయాలని ఎస్సై జివి చౌదరికి సూచించారు.ఆయన వెంట సంతమాగులూరు సిఐ వెంకట్రావు,ఏఎస్ఐ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మున్సిపల్ డీఈ ఏసయ్యకు సన్మానం

విశాలాంధ్ర - చీరాల : చీరాల పట్టణ అభివృద్ధిలో డిఇ ఏసయ్య కృషి మరువలేనిదని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. శుక్రవారం చీరాల ఎన్ఆర్పిఎం పాఠశాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న డిఈ ఎసయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చీరాల పట్టణాన్ని సుందరంగా చెయ్యడంలో ఎసయ్య కృషి గొప్పదని అధికారులను నాయకులను సమన్వయం చేసుకుంటూ చీరాల పట్టణ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, గుద్దంటి రమేష్, డి.విసురేష్, నారాయణమూర్తి, వీరాంజనేయులు, గుర్రం బదిరి, తిరుపతిరావు, చింతా రమేష్, దరియాసాహెబ్, రామదాసు, బాల గంగాధరరావు, రవి, చంద్ర, మోహనరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు వెలగపూడి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లకు పట్టణ శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యులు ప్రధమ మున్సిపల్ చైర్మన్ వెలగపూడి సుబ్బారావు అని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు. వెలగపూడి సుబ్బారావు 67వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రకళ పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు విశేషంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నజీర్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా శివసుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి శివ సుబ్రమణ్యం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరినీ కలుపు కొని మండల పరిధిలోని అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు చీరాలలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన కె నేతాజీ కారంచేడు మండలానికి బదిలీపై వెళ్లారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని కొణిజేటి నగర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బొడ్డు వెంకటేశ్వర్లును శుక్రవారం అదుపు లోనికి తీసు కొని వంద క్వార్టర్ల మద్యం సీసా లను వేటపాలెం ఎస్సై ఎం వెంకటేశ్వర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

బేతపూడి గ్రామ కార్యదర్శిగా పుష్పకుమారి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రూరల్ మండలం బేతపూడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా దాసరి పుష్పకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు గ్రామ కార్యదర్శిగా పనిచేసిన దాసరి శ్రీనివాసరావు సాధారణ బదిలీలో భాగంగా పేటేరు గ్రామపంచాయతీకి కార్యదర్శిగా వెళ్లడంతో, ఆస్థానంలో అక్కడ పనిచేస్తున్న పుష్పకుమారి బేతపూడి గ్రామ కార్యదర్శిగా నియమితులై శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆలూరి పద్మ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శిని అభినందించారు.

మిరప పొలాలను పరిశీలించిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ బృందం

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని తిప్పాయపాలెం రైతుసేవా కేంద్రంలో ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అధ్యక్షతన కేంద్ర వ్యవసాయ బృందంచే ప్రస్తుతం సాగులో ఉన్న మిరప పంటల పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీమ్ డైరెక్టర్ సన్నీ శేఖర్ ఆనంద్ మిరప సాగులో రైతులు ఆచరిస్తున్న సస్యరక్షణ చర్యల , మిరప పంటలో సమస్యలను గురించి తెలుసుకున్నారు. కేంద్ర బృందం సంయుక్త, మేఘన మరియు ఆర్.యస్.కె సిబ్బంది శివశంకర్ నాయక్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

బొమ్మిడి రామకృష్ణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారానికి గట్టి కృషి చేస్తానని నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోని రజకపేటను అయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను అయన దృష్టికి తీసుకువచ్చారు. తమ వీధిలో కొత్త విద్యుత్ స్తంభాలు, నూతన సీసీ రోడ్లు వేయించాలని, తమ ప్రాంతంలో ఇప్పటికీ నిలిచి ఉన్న వర్షపు నీరు బయటకు పోయేలా చర్యలు చేపట్టాలని అలాగే పిచ్చి చెట్లు విపరీతంగా పెరగడం వల్ల విషపురుగులు చేరుతున్న కారణంగా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పిచ్చి చెట్లను తొలగించాలని బొమ్మిడి రామకృష్ణను కోరారు. స్పందించిన ఆయన వెంటనే ఒక జెసిబిని ఏర్పాటు చేయించి పిచ్చి చెట్లు తొలగింపు అలాగే వర్షపు నీరు బయటకు పోయేలా చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ ఏడీ శ్రీనివాస్‌తో ఫోన్లో మాట్లాడిన అయన కొత్త విద్యుత్ స్తంభాలు వెయ్యాలని చెప్పగా త్వరితగతిన కొత్త విద్యుత్ స్తంభాలు వేసేందుకు చర్యలు తీసుకుంటామని ఏడీ తెలిపారు. అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న బొమ్మిడి రామకృష్ణకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో గ్రామంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

- శివయ్య మృతికి బీఆర్కే నివాళులు

నిజాంపట్నంలోని రజకపేటకు చెందిన నిజాంపట్నం శివయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బొమ్మిడి రామకృష్ణ శివయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శివయ్య కుటుంబానికి అండగా ఉంటానని పక్కా నూతన గృహం మంజూరుకు చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

1200 గ్రాములు గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి పరిసర ప్రాంతాలలో నిషేధిత గంజాయిని అమ్ముతున్న, తాగుతున్న నలుగురు ముద్దాయిలను అద్దంకి పోలీసులు గురువారం అద్దంకిలో అరెస్ట్ చేసి వారివద్ద అమ్మకానికి ఉంచిన 7వేల2వందల రూపాయల విలువగల 1200 గ్రామాల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అద్దంకి సీఐ పి.కృష్ణయ్య తెలిపారు. వివరాల మేరకు ప్రకాశం జిల్లా తాళ్ళూరు గ్రామానికి చెందిన చేజర్ల ఫణిదర్ (19)అద్దంకి పట్టణం భవానీ సెంటర్‌కు చెందిన దేవరకొండ బాలకృష్ణ (32) మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన బిళ్ళ ప్రకాష్ (31) అద్దంకి ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి రాజు నలుగురు ముద్దాయిలు గంజాయి వ్యాపారం చేస్తే బాగా డబ్బు సంపాదించవచ్చునని నర్సీపట్నం నుంచి గంజాయిని కొనుగోలు చేసి గత కొంతకాలంగా అద్దంకి పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు, చెడు వ్యసనాలకు అలవాటుపడిని వారికి గంజాయిని విక్రయిస్తూ డబ్బు సంపాదిస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు రాబడిన సమాచారం మేరకు చీరాల డిఎస్పీ ఆదేశాల మేరకు ముద్దాయిల కదలికలపై నిఘాపెట్టి శుక్రవారం అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నలుగురు మద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద అమ్మకానికి నిల్వఉన్న 1200 గ్రామాల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సమావేశంలో అద్దంకి ఎసైలు సీహెచ్, ప్రవీణ, షేక్ ఖాదర్‌బాషా తదితరులు ఉన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు: రైల్వే స్టేషన్ల అబివృద్ధి, బ్రిడ్జీల పనులు పూర్తికి జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ హామీ ఇచ్చినట్లు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. విజయవాడలోని రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ లో పార్లమెంటు సభ్యులతో రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సమక్షంలో రైల్వే అధికారులు ఏర్పాటు చేచేసిన సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పలు సమస్యలపై మాట్లాడారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఒంగోలు, దొనకొండ నూతన రైలుమార్గం, కంభం ,పోరుమామిళ్ళ నూతన రైలుమార్గం,నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణం సత్వర పూర్తితోపాటు,పొదిలి మరియు మర్రిపూడి స్టేషన్లను సదరు రెండు పట్టణాలకు దూరంగా కాకుండా దగ్గరగా నిర్మాణం, అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు, మరియు. 5 రైల్ ఓవర్ బ్రిడ్జీలు - 3 లిమిటెడ్ సబ్ వేలు నిర్మాణం - ముఖ్యంగా ఒంగోలు స్టేషన్ అగ్రహారం గేటు ఎల్‌సి నంబర్ 207 వద్ద లిమిటెడ్ సబ్ వే సత్వర నిర్మాణంతోపాటు,ఒంగోలులో రైల్వే స్థలంలో ఇండ్లు నిర్మించుకొన్న గుడిసెవాసుల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరినారు. అలాగే ఒంగోలు లో కేరళ ఎక్స్‌ప్రెస్,అయోధ్య-రామేశ్వరం స్పెషల్ ట్రైన్ తో పాటు టంగుటూరు, సింగరాయకొండ, దొనకొండ, కురిచేడు స్టేషన్ లలో పలు రైళ్లు నిలపాలని కోరినారు. సేతు బంధన్, గతి శక్తి ప్రాజెక్టలలో నిర్మిస్తున్న పలు రైల్వే ఓవర్ బ్రిడ్జి లు మరియు రైల్వే అండర్ బ్రిడ్జిలు త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. దానికి రైల్వే జనరల్ మేనేజరు మరియు విజయవాడ డివిజనల్ మేనేజరు సానుకూలంగా స్పందించి అన్ని పనులు పూర్తిచేయుటకు హామీ ఇచ్చినట్లు ఎంపి మాగుంట తెలిపారు.

అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించండి: ఎమ్మెల్యే సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజల అపరిస్కృత సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, రెవెన్యూ, శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్నాయని గత ఐదేళ్లు వాటి ఊసే లేదని ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించేందుకు అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రజలందరూ మెచ్చేలా పాలన సాగించాలని ఆయన సూచించారు. ప్రజలకు మేచ్చేలా పాలన సాగిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో గ్లోరియా పలువురు రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే పలువురు ఆర్డబ్ల్యూఎస్ ట్రాన్స్ కో అధికారులు ఎమ్మెల్యేని కలిశారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులకు సూచించారు.

ఎస్ఐకి సన్మానం

విశాలాంధ్ర- వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావుని వెలిగండ్ల టిడిపి నాయకులు సన్మానించారు. వారిలో ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొండు విజయభాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, చెంచి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కీసర రమణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొని ఎస్ఐ సన్మానించారు.

ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న
తెలుగుదేశం యువనాయకులు
శ్రీ దామచర్ల సత్య గారికి
ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్
కార్పొరేషన్ చైర్మన్ గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న
డా॥ నూకసాని బాలాజి గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ హర్షిణి విద్యాసంస్థలు
• ఒంగోలు • మార్టూరు • అద్దంకి • ఏడుగుండ్లపాడు

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా
నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న మా యువ నాయకుడు,
పేద ప్రజల ఆశాజ్యోతి, మా డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఆరెతోటి ఝాన్సీరాణి
సర్పంచ్, పెట్లూరు
ఆరెతోటి బాబూరావు
మండల టి.డి.పి. నాయకులు
పెట్లూరు

ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా
నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న మా యువ నాయకుడు,
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
శుభాకాంక్షలు
కొండెపి నియోజకవర్గ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ - శింగరాయకొండ